## కలువపూల అలంకరణలో శ్రీ బుగ్గరామలింగేశ్వరుడు




బుగ్గరామలింగేశ్వరస్వామిని, అమ్మవారిని అలంకరించిన దృశ్యం

**తాడిపత్రిటౌన్, జనవరి 27 ప్రభాతవార్త**

తాడిపత్రి పట్టణ సమీపంలోని పెన్నానది తీరాన వెలసిన శ్రీబుగ్గరామలింగేశ్వరస్వామి సోమవారం కలువపూల అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం ఆలయ ప్రధాన అర్చకులు శంకరయ్యశర్మ, గిరిశర్మలు పంచామృతాభిషేకాలు నిర్వహించి స్వామివారిని బిల్వపత్రాలతో పాటు వివిధ రకాల పూలమాలలతో ప్రత్యేక ంగా అలంకరించారు. అదేవిధంగా శ్రీరాజరాజేశ్వరి దేవి అమ్మవారిని అర్చకులు చంద్రశేఖర్‌శర్మ, నందుస్వామి, రామకృష్ణశర్మలు వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించి కుంకుమార్చనలు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా శ్రీసీతారామలక్ష్మణ ఆంజనేయస్వామికి, నవగ్రహాలకు అర్చకులు మహేష్‌శర్మ, రవిశర్మ, గంగాధర్‌శర్మలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు ఆలయానికి చేరుకుని స్వామివారిని, అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇఒ రామాంజినేయులు, కమిటీ సభ్యులు పరిశె చంద్రశేఖర్, చందు, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఏపిఒ



ఉపాధి పనులను పరిశీలిస్తున్న అధికారులు

**పుట్లూరు, జనవరి 27 ప్రభాతవార్త**

మండలంలోని చింతకుంట గ్రామంలో జరుగుతున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను సోమవారం ఏపిఒ నరేంద్ర పరిశీలించారు. ఈ సందర్భంగా మస్టర్లను తనిఖీ చేసి పనులు నాణ్యతగా ఉండేలా చేయాలని ఆయన కూలీలకు సూచించారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ వెంగళరెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ నాగమునేంద్ర పాల్గొన్నారు.

## అన్నదాన కార్యక్రమం

**పుట్లూరు, జనవరి 27 ప్రభాతవార్త**



భోజనం వడ్డిస్తున్న దృశ్యం

మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం సమీపంలోని శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయం వద్ద సోమవారం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. గత 67 సోమవారాలుగా దాతల సహకారంతో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఆలయం అభివృద్ధి చేయడానికి గాను ప్రతి సోమవారం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరుగుతోందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో దాతలు ఆర్.ఓబులేసు, ఎంవి వెంకటసుబ్బయ్య, వెంకట్రాంరెడ్డి, భారతీయ జనతాపార్టీ అసెంబ్లీ కో కన్వీనర్ కుందూ శ్రీనివాసులరెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

## అరకటవేములలో పంటకోత ప్రయోగాలు



పంటకోత ప్రయోగం నిర్వహిస్తున్న అధికారులు

**పుట్లూరు, జనవరి 27 ప్రభాతవార్త**

మండలంలోని అరకటవేముల గ్రామంలో సోమవారం మండల వ్యవసాయాధికారి కాత్యాయిని ఆధ్వర్యంలో పప్పుశనగ పంటకోత ప్రయోగాలను నిర్వహించారు. ఇందులో భాగంగా గ్రామానికి చెందిన రైతు పి.వెంకటరమణ పొలంలో ఈ పంటకోత ప్రయోగాన్ని నిర్వహించగా 0.950 కిలోల దిగుబడి వచ్చిందని ఏఒ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఇఒ హరి, విహెచ్ఏ ఆదినారాయణ, విఆర్ఏ మల్లికార్జున, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీచక్రభీమలింగేశ్వరునికి ప్రత్యేక పూజలు

**పెద్దపప్పూరు, జనవరి 27 ప్రభాతవార్త**



మండలంలోని చిన్నపప్పూరు గ్రామ సమీపంలోని పెన్నానది తీరాన వెలసిన శ్రీచక్రభీమలింగేశ్వరస్వామికి సోమ వారం ఉదయం ఆలయ అర్చకులు బాలుస్వామి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఇందులో భాగంగా స్వామి వారికి పంచామృతాభిషేకాలు నిర్వ హించి స్వామివారిని వివిధ రకాల పూల మాలలతో ప్రత్యేక ంగా అలంకరించారు. అదేవిధంగా శ్రీఅశ్వత్థనారాయణ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు అశ్వత్థానికి చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు.

## డ్వాక్రా సొమ్ము రూ.4.49 లక్షలు స్వాహాపై పోలీసులకు ఫిర్యాదు

**యాడికి, జనవరి 27 ప్రభాతవార్త**

మండంలోని తూట్రాళ్లపలినగ్రామానికి చెందిన డ్వాక్రా సభ్యురాళ్లు తమ సొమ్మును యానిమేటర్, సిసిలు స్వాహా చేశారని తెలుపుతూ పోలీసులకు, సంబంధిత అధికారులకు సోమవారం ఫిర్యాదు చేశారు. డ్వాక్రా మహిళలు తెలిపిన వివరాల మేరకు లక్ష్మి, సరస్వతి, లలిత, తదితర గ్రూపులకు సంబంధించి సభ్యురాళ్లు 2016లో రుణం బ్యాంకు నుండి తీసుకున్నట్లు అయితే ఆ రుణాన్ని ప్రతినెలా కంతుల వారిగా యానిమేటర్ సిసిలకు అందచేసినట్లు బ్యాంకునకు చెల్లించకుండా వారు చేతివాటం కనబరిచినట్లు ఐకెపి ఏపిఎం చంద్రశేఖర్‌కు, పోలీసులకు ఫిర్యాదు చేశారు. తాము ప్రతిరోజు కూలి నాలి పనులు చేసుకుంటూ ఒకవైపు తమ కుటుంబాలను పోషించుకుంటూ మరోవైపు ప్రభుత్వం ఆర్థిక స్వావలంబన పేరుతో తమలాంటి నిరుపేద కుటుంబాలకు రుణాలను అందచేస్తున్నట్లు ఇందులో భాగంగానే ఈ డ్వాక్రా రుణాలు తీసుకుని వాటిని తిరిగి చెల్లించినట్లు అయితే తమ దగ్గర తీసుకున్న మొత్తాన్ని బ్యాంకులో జమచేయకుండా అక్రమాలకు పాల్పడిన వారిపై తప్పకుండా తగు చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని వారు కోరారు. ఫిర్యాదులు స్వీకరించిన ఐకెపి ఏపిఎం చంద్రశేఖర్, పోలీసు అధికారులు స్పందించినట్లు వారు తెలిపారు.

## టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి అయూబ్ గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న జె.సి

**తాడిపత్రిటౌన్, జనవరి 27 ప్రభాతవార్త**



గిఫ్ట్ అందచేస్తున్న జెసి ప్రభాకర్‌రెడ్డి

తాడిపత్రి పట్టణంలోని చిన్నబజార్‌లో నూతనంగా నిర్మించిన తెలుగుదేశం పార్టీ మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి అయూబ్ గృహప్రవేశ కార్యక్రమంలో సోమవారం మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు. ముందుగా ఆయనకు తేదేపా నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం జె.సి ప్రభాకర్‌రెడ్డి ఇంటిలోకి వెళ్లి కుటుంబసభ్యులను ఆప్యాయంగా పలుకరించి వారికి గిఫ్ట్ అందచేశారు. అలాగే ఏర్పాటు చేసిన విందులో జె.సి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాల కార్పోరేషన్ డైరెక్టర్ కమలమ్మ, టిడిపి నాయకులు ఎస్‌వి రవీంద్రారెడ్డి, మైనార్టీ నాయకులు నియాజ్‌బాష, మాజీ మున్సిపల్‌వైస్‌చైర్మన్ అబ్దుల్‌రహీం, టిడిపి కౌన్సిలర్లు, మైనార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎలక్ట్రికల్స్ అండ్ ప్లంబర్ అసోసియేషన్ 6వవార్షికోత్సవం

**-రూ. లక్ష విరాళం ప్రకటించిన మున్సిపల్‌చైర్మన్ జె.సి**

**తాడిపత్రిటౌన్, జనవరి 27 ప్రభాతవార్త**



జె.సి ప్రభాకర్‌రెడ్డికి జ్ఞాపిక అందచేస్తున్న దృశ్యం

తాడిపత్రి ఎలక్ట్రికల్స్ అండ్ ప్లంబర్ అసోసియేషన్ 6వ వార్షికోత్సవ వేడుకలను పట్టణంలోని కృష్ణాపురం జీరోరోడ్డులోని యూనియన్ కార్యాలయంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు మున్సిపల్ చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం ఆయన ఎలక్ట్రికల్ అండ్ ప్లంబర్ అసోసియేషన్ కార్మికులకు దిశా నిర్దేశం చేస్తూ యూనియన్ అభివృద్ధికి లక్ష రూపాయల విరాళం ప్రకటించారు. వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని పెద్దఎత్తున రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు మైదుకూరు ఆంజనేయులు, యూనియన్ గౌరవాధ్యక్షులు బాబా మాట్లాడుతూ ప్రతి ఒక్క కార్మికుడు లేబర్ గుర్తింపు కార్డుతో పాటు సురక్షబీమా, జీవన్‌జ్యోతి బీమా, పోస్టల్ బీమా, ఈశ్రామ్ కార్డులు చేయించుకోవాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హుసేన్‌బాష, రంగనాథబాబు, అనిల్, శ్రీధర్, నాగేంద్ర, సుబ్రమణ్యం, ఇమ్రాన్, నూర్‌బాష, గజనబి, ఎలక్ట్రీషన్ అండ్ ప్లంబర్ కార్మికులు పాల్గొన్నారు.

## బిజెపి తాడిపత్రి మండల అధ్యక్షునిగా శేషానందరెడ్డి



ఎంపికైన మండల అధ్యక్షున్ని సన్మానిస్తున్న దృశ్యం

**తాడిపత్రిటౌన్, జనవరి 27 ప్రభాతవార్త**

తాడిపత్రి మండలం సజ్జలదిన్నె గ్రామంలో సోమవారం బిజెపి తాడిపత్రి మండల అధ్యక్షునిగా బివి శేషానందరెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా అంకాల్‌రెడ్డి, సింగరి లక్ష్మినారాయణ, తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు నూతనంగా ఎన్నికైన బివి శేషానందరెడ్డిని శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. అనంతరం అంకాల్‌రెడ్డి మాట్లాడుతూ భారతీయ జనతాపార్టీని గ్రామస్థాయి నుండి బలోపేతం చేయాలని దిశ నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో రంగనాథరెడ్డి, మాజీ మండల అధ్యక్షులు రాంబాబు, పరిశె నారాయణస్వామి, శివసంజీవరాయుడు, భోగాతి రామచంద్రరెడ్డి, సంజీవరెడ్డి, రాధాకృష్ణ, బూత్ కమిటీ అధ్యక్షులు ఎం.నరసింహుడు, నాగేశ్వర్‌రెడ్డి, కుళ్లాయప్ప, హాజీవలి, సుధాకర్‌రెడ్డి, రఘునాథ్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ జనన ధృవీకరణపత్రాలపై విచారణ



విచారణ చేపడుతున్న తహశీల్దార్ ప్రతాప్‌రెడ్డి

**యాడికి(తాడిపత్రి), జనవరి 27 ప్రభాతవార్త**

**వార్త ప్రభావం**

యాడికి మండలంలో అలజడి రేపిన నకిలీ జనన ధృవీకరణపత్రాలపై ఎట్టకేలకు రెవెన్యూ అధికారులు విచారణ ప్రారంభించారు. ఈ నెల 25న వార్త దినపత్రికలో "యాడికిలో నకిలీ జనన ధృవీకరణాల అలజడి" అన్న శీర్షిక వెలువడిన విషయం తెలిసిందే. ఈ కథనానికి స్పందించిన రెవెన్యూ అధికారులు విచారణ ప్రారంభించారు. మండలంలోని నెట్ సెంటర్ల నిర్వాహకులను స్థానిక తహశీల్దార్ కార్యాలయానికి పిలిపించి విచారణ చేపట్టారు. ఏఏ సెంటర్లలో ఎలాంటి సేవలు అందిస్తున్నారని, ఎవరైనా చట్ట విరుద్ధమైన కార్యక్రమాలు చేపడుతున్నారా, అడ్డదారిలో సేవలు అందిస్తున్నారా అన్న దానిపై ఆరా తీశారు. నకిలీ జనన ధృవీకరణపత్రాల జారీపై అంతర్గతంగా విచారణ చేపడుతున్నట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు. చట్ట విరుద్ధమైన పనులు చేపట్టినా నిబంధనలు అతిక్రమించినా చట్టపరమైన చర్యలు తప్పవని తహశీల్దార్ ప్రతాప్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి తహశీల్దార్ శ్రీనివాసులు, ఆర్‌ఐ కిష్టప్ప, విఆర్‌ఒ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## స్థల వివాదంపై ఘర్షణ - ఫిర్యాదు

**యాడికి, జనవరి 27 ప్రభాతవార్త**

మండలంలోని రాయలచెరువు గ్రామంలోని బొడ్రాయి సమీపంలో ఇరువర్గాల వారు స్థల వివాదంపై ఘర్షణ పడడంతో చాకలి చిన్నోడు అనే వ్యక్తికి రక్తగాయాలైనట్లు స్థానికులు తెలిపారు. రంగస్వామి తెలిపిన వివరాలు ఇలా వున్నాయి. తమ స్థలంలో అక్రమంగా నిర్మించిన గోడను తొలగించబోతే అడ్డుకున్నట్లు గతంలో తహశీల్దార్, కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన తమ సమస్య పరిష్కారం కాలేదు. అయితే సోమవారం తమ స్థలంలో నిర్మించిన గోడను తొలగిస్తూ వుండగా అటువైపు వారు అడ్డుకున్నట్లు తెలిపారు. అయితే అనారోగ్యంతో బాధపడుతున్న రంగస్వామి సోదరుడు వెంకటరాముడు ఈ సందర్భంలో మృతి చెందినట్లు కుటుంబీకులు తెలిపారు. స్థల వివాదంపై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు రంగస్వామి తెలిపారు.

## మహిళ మెడలో బంగారు గొలుసు లాకెళ్లిన దుండగులు

**- పట్టపగలే దొంగల బరితెగింపు**

**ఓబుళదేవరచెరువు, జనవరి 27, ప్రభాత్తవర్త**




ముక్కలైన బంగారు గొలుసు చైన్ స్నాచింగ్ కు గురైన భార్గవి

పట్టపగలే చైన్ స్నాచర్స్ బరితెగించి దుకాణంలో వ్యాపారం చేస్తున్న భార్గవి అనే మహిళ మెడలో ఉన్న బంగారం గొలుసును ద్విచక్ర వాహనంపై వచ్చిన ఇద్దరు యువకులు లాకెళ్లిపోయారు. ఈ సంఘటన పట్టపగలే జరగడంతో స్థానికులు విస్మయానికి గురయ్యారు. గతంలో ఎన్నడు ఓడి చెరువులో ఇలాంటి చైన్ స్నాచింగ్ జరగలేదు. ప్రస్తుతం జరిగిన చైన్ స్నాచింగ్ సంఘటనతో మహిళలు భయాందోళనకు గురవుతున్నారు. బాధితురాలు భార్గవి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.... సోమవారం సాయంత్రం సుమారు ఐదు గంటల సమయంలో కదిరిహిందూపురం ప్రధాన రహదారి పక్కన రెయిన్బో స్కూల్ సమీపంలో దుకాణం నడుపుతున్న భార్గవి వాటర్ బాటిల్ కోసం వచ్చిన యువకునికి నీరు అందిస్తుండగా మెడలో ఉన్న మూడు తులాల బంగారు గొలుసును లాక్కునేందుకు ప్రయత్నించాడు...అయితే ఆమె సదరు బంగారు గొలుసును గట్టిగా పట్టుకోవడంతో సగానికి తెగిన చైను తీసుకొని.... అప్పటికే ద్విచక్ర వాహనంలో సిద్ధంగా ఉన్న మరో యువకుని తో కలిసి మహమ్మదాబాద్ క్రాసింగ్ వైపు దొంగలు పారిపోయారు. సదరు హఠాత్ సంఘటనకు భయాందోళన గురైన భార్గవి కేకలు వేయడంతో సమీపంలో ఉన్న వ్యక్తులు వచ్చి చూసే సరికి అప్పటికే చైన్ స్నాచర్స్ ద్విచక్ర వాహనంలో పారిపోయినట్లు గుర్తించారు. స్థానికులు ఈ విషయాన్ని పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఎస్సై మల్లికార్జునరెడ్డి తన సిబ్బందితో వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని విచారణ చేసి దొంగలను పట్టుకునేందుకు తగిన చర్యలు తీసుకున్నారు.

## ఉత్తమ సర్పంచ్‌గా అవార్డును అందుకున్న పంచరత్నమ్మ



కేంద్ర ప్రభుత్వం నుంచి ఉత్తమ సర్పంచ్ అవార్డును తీసుకుంటున్న నల్లచెరువు మేజర్ పంచాయితీ సర్పంచ్ పంచరత్నమ్మ

**నల్లచెరువు, జనవరి 27 ప్రభాతవార్త:**

శ్రీ సత్యసాయి జిల్లాకుగాను నల్లచెరువు మండలం మేజర్ పంచాయితీ సర్పంచ్ పంచరత్నమ్మ నల్లచెరువు మండల సర్పంచ్‌కు ఢిల్లీలో జనవరి 26వ గణతంత్ర దినోత్సవం శుభ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో శ్రీ సత్యసాయి జిల్లాకు చెందిన సర్పంచ్ పంచరత్నమ్మకు ఉత్తమ కేంద్ర గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి వారు చేతుల మీదుగా ఉత్తమ సర్పంచ్‌గా అవార్డు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ తాను చేసిన అభివృద్ధిని అధికారులు గుర్తించి, ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ, వారికి కావలసిన మౌళిక వసతులు కల్పిస్తూ, సహాయ సహకారాలు అందిసూనత ప్రజల మన్ననలను పొంది, అధికారులకు చేదోడు, వాదోడుగా ఉంటూ పంచరత్నమ్మ కేంద్ర గ్రామీణ అభివృద్ధి, ఈ అవార్డు రావడానికి కృషి చేసిన నా తోటి అధికారులు, ప్రజలకు మరియు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయులకు, స్నేహితులకు, శ్రేయోబిలాషులకు ప్రత్యేకంగా ధన్యవాధాలు తెలియజేశారు. నాకు ఈ అవకాశం కల్పించిన కేంద్ర ప్రభుత్వ పెద్దలకు మరియు రాష్ట్ర ప్రభుత్వ పెద్దలకు నల్లచెరువు మండల స్థాయి అధికారులకు మరియు నల్లచెరువు మేజర్ పంచాయితీ సచివాలయ సిబ్బందికి పేరుపేరునా నా హృదయపూర్వక ధన్యవాధాలు తెలియజేస్తున్నామని తెలిపారు.

## మందకృష్ణమాదిగకు పద్మశ్రీ రావడంపై సంబరాలు

**తాడిపత్రిటౌన్, జనవరి 27 ప్రభాతవార్త**




కేక్ కట్ చేస్తున్న ఎంఆర్‌పిఎస్ నాయకులు

మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపకులు మందకృష్ణమాదిగకు కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డు కేటాయించడంపై స్థానిక ఎంఆర్‌పిఎస్ నాయకులు సోమవారం సంబరాలు జరుపుకున్నారు. స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద కేక్ కట్ చేసి ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎంఆర్‌పిఎస్ తాడిపత్రి పట్టణ అధ్యక్షులు రాజారత్నం, ప్రధాన కార్యదర్శి శివుడు వ మా ట్లా డు తూ మందకృష్ణమాదిగ ఎబిసిడి వర్గీకరణ కోసం 1994 జూలై 7వతేదీన మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి స్థాపించిడం జరిగిందన్నారు. 30 ఏళ్ల నిరంతరం పోరాటం చేస్తూనే సామాజిక న్యాయం కోసం కూడా పోరాటం చేస్తూ నిరంతరం జాతి ప్రయోజనాల కోసం కాకుండా ప్రజల సమస్యలపై పోరాటం చేస్తూ మందకృష్ణమాదిగ సేవలను కేంద్ర ప్రభుత్వం గుర్తించి పద్మశ్రీ అవార్డు ప్రకటించడం జరిగిందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపి పుల్లయ్య, మంజుల, బాబయ్య, గంగరాజు, పులి లక్ష్మినారాయణ, రాందాస్, ఓబులేసు, తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ టైపిస్టుగా శ్రీనివాసులు



జిల్లా జడ్పీ చైర్‌పర్సన్ గిరిజన చేతుల మీదుగా ఉత్తమ టైపిస్టుగా. ప్రశంస పత్రాన్ని అందుకుంటున్న శ్రీనివాసులు.

**నల్లచెరువు, జనవరి 27, ప్రభాత్తవర్త**

నల్లచెరువు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం నందు విధి నిర్వహణలో ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందించిన . శ్రీనివాసులు కు 76.గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా జడ్పీ చైర్పర్సన్ బోయ గిరిజమ్మ చేతుల మీదుగా ఉత్తమ అధికారిగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నా ఉద్యోగరీత్యా పట్ల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రజలకు సేవలు అందించడంతో ప్రభుత్వం నన్ను గుర్తించి నాకు ఈ అవార్డు రావడం సంతోషకరం మని రానున్న రోజుల్లో ప్రజలకు మరింత ఉత్సాహంగా సేవలందిస్తానని పేర్కొన్నారు.

## ఉత్తమ ఎంపీడీవోగా రఘునాథ్ గుప్తా



ఉత్తమ ఎంపీడీవో గా జిల్లా జడ్పీ చైర్ పర్సన్ గిరిజమ్మ చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న ఎంపీడీవో రఘునాథ గుప్త

**నల్లచెరువు జనవరి 28, ప్రభాతవార్త**

76.వ. గణతంత్ర దినోత్సవం సందర్భంగా. మండల అభివృద్ధి కార్యాలయం నందు ఎంపీడీవోగా విధులు నిర్వహిస్తున్న ప్రభుత్వం గుర్తించి ఉత్తమ ఎంపీడీవో గా రఘునాథ్ గుప్తా కు. రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ అవార్డు ప్రకటించడంతో ఆ అవార్డు ను జిల్లా పరిషత్ చైర్ పర్సన్ గిరిజమ్మ. చేతుల మీదుగా ఉత్తమ అవార్డు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ . నా ఉద్యోగరీత్యా ప్రభుత్వం గుర్తించి నాకు ఈ ఉత్తమ అవార్డు సహకరించిన.. పై అధికారులకు. మండలం కార్యాలయం సిబ్బందికి,గ్రామ ప్రజలకు, కృతజ్ఞతలు తెలిపారు.

## 30 ఏళ్ల పోరాట ఫలితమే మందకృష్ణకు పద్మశ్రీ పురస్కారం



కేక్ కట్ చేస్తున్న ఎంఈఎఫ్ నాయకులు

**కదిరి, జనవరి 27 ప్రభాతవార్త**

ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగకు భారత ప్రభుత్వం పద్మశ్రీ పురస్కారం అందజేయడం 30 ఏళ్ల పోరాట ఫలితమేనని, ఎంఈఎఫ్ జిల్లా అధ్యక్షులు నాగేంద్రనాథ్ పేర్కొన్నారు. మందకృష్ణకు పద్మశ్రీ పురస్కారం రావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, ఎంఈఎఫ్, ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక రోడ్ల భవనాల అతిథి గృహంలో భారీ కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎంఈఎఫ్ జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లోని ప్రకాశం జిల్లాలో 1994లో ఎమ్మార్పిఎస్ ఉద్యమం పురుడు పోసుకుందన్నారు. మందకృష్ణ మాదిగజాతి అస్థిత్వం, ఆత్మగౌరవం, విద్య, ఉద్యోగ రంగాల్లో మాదిగలకు జరుగుతున్న అన్యాయాలపై 30 ఏళ్లపాటు నిరంతరం రాజీ పడకుండా తలవంచకుండా ఉద్యమాన్ని నీరుగార్చకుండా ఉద్యమం నడిపిన నాయకుడు, జాతిని విజయ తీరాలకు చేర్చిన ఏకైక నాయకుడు మందకృష్ణ మాదిగ ఒక్కడే అన్నారు. అనగారి అన్ని వర్గాల ప్రజల కోసం మానవత్వ ఉద్యమాలు నడిపిన నాయకుడు మందకృష్ణ అన్నారు. భవిష్యత్తులో మందకృష్ణను ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్కరూ ఆయన అడుగు జాడల్లో నడవాలని వారు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆనంద్, ఆదినారాయణ, చిన్నప్పయ్య, నాగ రాజు, విశ్వనాథ్, గంగాద్రి, ఆనంద్‌కుమార్, నాగరాజు, రామస్వామిలు పాల్గొన్నారు.

## విద్యార్థికి క్రీడా సాఫల్య పురస్కారం



విద్యార్థికి పురస్కారం అందజేస్తున్న చైర్మన్ మంచి శివశంకర్

**కదిరి, జనవరి 27 ప్రభాతవార్త**

గణతంత్ర దినోత్సవం సందర్భంగా అనంతపురం జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్ జిల్లా జాయింట్ కలెక్టర్ వినూత్న చేతులు మీదుగా బ్లూమూన్ కళాశాల విద్యార్థి ఎం.నిఖిత భాయ్‌కి క్రీడా సాఫల్య పురస్కారం దక్కింది. క్రీడా సాఫల్య పురస్కారం అందుకున్న విద్యార్థికి బ్లూమూన్ విద్యా సంస్థల చైర్మన్ మంచి శివశంకర్ సోమవారం అభినందించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ శివశంకర్ మాట్లాడుతూ.. విద్యార్థులు అభివృద్ధికి ఆటలు, క్రీడలు ఎంతో అవసరం, మెరుగైన మానసిక, శారీరక ఆరోగ్యం పెరిగిన విద్య విషయక సాధన, మెరుగైన సామాజిక నైపుణ్యాలు, స్వీయ విలువ మరిన్నింటితో సహ విద్యార్థులు వారి నుంచి గొప్ప ఒప్పందాన్ని పొందుతారన్నారు. క్రీడల్లో పాల్గొన్న పిల్లలు స్వీయ క్రమశిక్షణ, పట్టుదల, జట్టు కృషికి, విలువైన జీవిత పాటాలు పొందుతారని సూచించారు. కార్యక్రమంలో పిడి వనజ, చైల్డ్‌లైన్ ప్రోగ్రామ్ ఇన్‌చార్జ్ కృష్ణమాచారి, సిడిపిఒ శ్రీదేవి, ఉమ్మడి అనంతపురం జిల్లా చైర్మన్ మురళీకృష్ణ, బ్లూమూన్ కళాశాల ప్రిన్సిపాల్ మహేంద్ర, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## నాకు న్యాయం చేయండి



పొలంలో ఉన్న పైప్‌లైన్లను దొంగిలించిన దృశ్యం

**నంబులపూలకుంట, జనవరి 27 ప్రభాతవార్త**

మండల పరిధి వంకమద్ది పంచాయితీ ఉండే సర్వే నెంబర్ 182-189 దాదాపు 2.36 సెంట్లలో మేకల చంద్రశేఖర్ నా జీవన ఉపాధి కొరకు బోరు కింద ఉపాధి హామీ కింది మామిడి, దేరాడి, టెంకాయ చెట్లు నాటినాము ఆ చెట్లు అభివృద్ధి వచ్చే దశ నుంచి క్రమంగా స్ప్రింక్లర్స్, పైపు లైన్ 20 దొంగతనం జరుగుతున్నాయి. ఈ 26వ తేది రాత్రి సమయంలో కూడా గుర్తు తెలియని వ్యక్తులు స్ప్రింక్లర్లకు ఉన్న గిలకలు 10 దొంగతనం జరిగిందని నా వినతిని స్వీకరించి న్యాయం చేయాలని ఎస్ఐని కోరారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్రగాయాలు

**బత్తలపల్లి, జనవరి 27 ప్రభాతవార్త**

మండల పరిధిలోని లింగారెడ్డిపల్లి బస్టాఫ్ సమీపంలో సోమవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. బత్తలపల్లి పోలీసులు తెలిపిన సమాచారం మేరకు బత్తలపల్లికి చెందిన బాబ్జి అనంతపురంలోని ఓ కంప్యూటర్ దుకాణంలో సేల్స్ మెన్ విధులు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా సోమవారం విధులు ముగించుకుని బత్తలపల్లికి ద్విచక్రవాహనంలో వస్తున్నాడు. ఇదే సమయంలో ధర్మవరం మండలం రావులచెరువు గ్రామానికి చెందిన సూర్యనారాయణ అనంతపురం నుంచి ద్విచక్రవాహనంలో స్వగ్రామానికి వెళ్లేందుకు వస్తున్నారు. రెండు ద్విచక్రవాహనాలు ముందు బాబ్జి, వెనుక సూర్యనారాయణ వస్తున్నారు. వేగంగా వచ్చి సూర్యనారాయణ ఢీ కొనడంతో ఇరువురూ తీవ్రంగా గాయపడి రోడ్డుపై పడిపోయారు. సమాచారం అందుకున్న బత్తలపల్లి పోలీసులు సంఘటనాస్థలానికి చేరుకుని క్షతగాత్రులను 108 వాహనంలో బత్తలపల్లి ఆర్డిటి ఆసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం అనంతపురం తరలించారు. బత్తలపల్లి పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు.

## ఎమ్మెల్యే పరిటాల సునీతను కలిసిన ఎస్.కవిత


ఎమ్మెల్యే పరిటాల సునీతతో ఎస్.కవిత

రామగిరి, జనవరి 27 ప్రభాతవార్త

రాప్తాడు నియోజకవర్గం, రామగిరి మండలం వ్యవసాయ శాఖ అధికారిణిగా నియామింపబడిన ఎస్.కవిత వెంకటాపురం క్యాంప్ కార్యాలయంలో రాప్తాడు శాసనసభ సభ్యురాలు పరిటాల సునీత, గౌరవపూర్వకంగా కలవడం జరిగింది.

## ఆనిమేటర్లకు, విఓ లీడర్లకు అవగాహన సదస్సు

అగళి, జనవరి 27 ప్రభాతవార్త


సమావేశంలో మాట్లాడుతున్న ఏసి నాగరాజు

మండల కేంద్రమైన అగళి త్రివేణి మండల సమాఖ్యలో గ్రామ సంఘం ఓవికి (విఓ లీడర్లకు), ఆనిమేటర్లకు ప్రత్యేక శిక్షణ, అవగాహన కార్యక్రమాన్ని ఏసి నాగరాజు నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్యంగా గత సమావేశంలో తీసుకున్న నిర్ణయాలపై చర్చించడంతోపాటు గ్రామ సంఘాల పనితీరు, సంఘాల పనితీరు, స్త్రీ నిధి, బ్యాంకు లింకేజీ, ఉన్నతి, సిఐఎఫ్, అజీవిక, లోకోస్ తదితర విషయాలపై ఆనిమేటర్లకు విఓ లీడర్లకు, అవగాహన కల్పించారు. పుస్తకాల పరిశీలన, వాటిని గురించి చర్చించారు. మహిళా సంఘ సభ్యులు, సంఘాల్లో తీసుకున్న రుణాలను సద్వినియోగం చేసుకుని స్వయం శక్తితో జీవించే విధంగా వారు పురోగాభివృద్ధి సాధించడానికి మీరు తరచూ సమావేశాలు నిర్వహించి వారిలో చైతన్యం కల్పించాలని ఏసి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం సురేష్, ఏపిజిబి బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్, ఎల్పి లక్ష్మీకాంత, మండల సమాఖ్య ఓబిలు, సిసిలు, గ్రామ సంఘం లీడర్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రికార్డులను పరిశీలించిన సిఐ

అగళి, జనవరి 27 ప్రభాతవార్త


రికార్డులను పరిశీలిస్తున్న సిఐ రాజ్‌కుమార్

మడకశిర సిఐ రాజ్‌కుమార్ సోమవారం అగళి స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించడంతోపాటు సిబ్బంది వివరాలను ఎస్ఐ వీరేష్‌ను అడిగి తెలుసుకున్నారు. పాత కేసుల విషయాలను ఎస్ఐతో చర్చించారు. ఈ సందర్భంగా సిఐ ప్రభాతవార్తతో మాట్లాడుతూ.. మండలంలో అసాంఘీక కార్యకలాపాలపై ఉక్కుపాతం మోపుతామని, పేకాట, ఇసుక అక్రమ రవాణా, అక్రమ మద్యం అమ్మకాలు లాంటి వాటిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. వీరివెంట ఎస్ఐ వీరేష్‌తోపాటు ఏఎస్ఐ శ్రీరాములు, సిబ్బంది ఉన్నారు.

## ఉత్తమ గ్రామ పంచాయతీగా పెద్దముష్టూరు

### - కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న సర్పంచ్ నెట్టెం సరస్వతి

ఉరవకొండ, జనవరి 27 ప్రభాతవార్త


జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్ చేతుల మీదుగా జ్ఞాపిక అందుకొంటున్న పెద్దముష్టూరు గ్రామ సర్పంచ్ నెట్టెం సరస్వతి

ఉరవకొండ మండల పరిధిలోని పెద్దముష్టూరు ఉత్తమ గ్రామ పంచాయతీగా ఎంపికైంది. 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం రాత్రి అనంతపురం లోని జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జరిగిన ఎట్ హోమ్ కార్యక్రమం సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్ గ్రామ సర్పంచ్ నెట్టెం సరస్వతిను సత్కరించి అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ నెట్టెం సరస్వతి మాట్లాడుతూ పెద్ద ముష్టూరు ఉత్తమ పంచాయతీగా ఎంపిక కావడం సంతోషంగా ఉందని అందరి సహకారంతో గ్రామాన్ని మరింత అభివృద్ధి చేయడానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్, డీపీఓ నాగరాజు నాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఇంచార్జ్ డివిజనల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌కి సన్మానం చేసిన సిబ్బంది


ఉత్తమ అధికారికి సన్మానం

అమరాపురం జనవరి 27 ప్రభాతవార్త

మడకశిర నియోజకవర్గం గృహనిర్మాణ శాఖ ఇన్చార్జి డివిజనల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శివకుమార్ నాయక్ కు రిపబ్లిక్ డే సందర్భంగా ఉత్తమ అధికారిగా అవార్డును జిల్లాస్థాయి అధికారులకు చేతుల మీదుగా స్వీకరించారు. ఈ సందర్భంగా అమరాపురం మండల హౌసింగ్ అధికారి త్రిశూల్ మరియు వర్క్ ఇన్స్పెక్టర్ మనోజ్ కుమార్ లు అవార్డు గ్రహీతను ఘనంగా సన్మానం చేశారు. ఇలాంటి అవార్డులను మరెన్నో భవిష్యత్తులో అందుకోవాలని వారు ఆకాంక్షించారు.

## జిల్లా అధ్యక్షుడుని కలిసిన మండల బిజెపి నాయకులు

బత్తలపల్లి, జనవరి 27 ప్రభాతవార్త


శ్రీ సత్య సాయి జిల్లా బిజెపి అధ్యక్షుని కలిసిన మండల బిజెపి నాయకులు

ధర్మవరంలోని ఎన్డీఏ కార్యాలయంలో బిజెపి జిల్లా అధ్యక్షులు జీఎం శేఖర్ ను మంత్రి సత్యకుమార్ యాదవ్ కార్యాలయ ఇన్చార్జ్ హరీష్ బాబు, బిజెపి మాజీ మండల కన్వీనర్ ఆకులేటి వీరనారప్ప, బిజెపి మండల కన్వీనర్ ఆకులేటి భాస్కర్, బిజెపి నాయకులు కావేటి మల్లికార్జున, డి.చెర్లోపల్లి నారాయణస్వామి, ముసుగు రామచంద్ర తదితరులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైనందుకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ గ్రామ గ్రామాన బిజెపి విస్తరించేలా పార్టీ అభివృద్ధిపై దృష్టి సారించాలని సూచించినట్టు బిజెపి నాయకులు పేర్కొన్నారు.

## నిబంధనలు సడలించి కందుల కొనగోళ్లు ప్రారంభించాలి

### -జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు వై.మధుసూదన్‌రెడ్డి

ఉరవకొండ, జనవరి 27 ప్రభాతవార్త


డీసీసీ అధ్యక్షులు వై.మధుసూదన్‌రెడ్డి

రాష్ట్ర ప్రభుత్వం నిబంధనలు సడలించి కందుల కొనగోళ్లను వెంటనే ప్రారంభించాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షులు వై.మధుసూదన్‌రెడ్డి కోరారు. సోమవారం ఆయన ఉరవకొండ విలేఖరులతో మాట్లాడారు. తేమ శాతం 12 లోపలే ఉండాలని, రైతు సేవా కేంద్రాల వారు ఇచ్చిన జాబితాల ఆధారంగా పంట కోత ప్రయోగాల దిగుబడి అంచనాల ప్రకారమే ఒక్కో రైతు నుండి 5 ఎకరాల్లో పండిన పంటను మాత్రమే కొనగోలు చేస్తామన్న నిబంధనలతో రైతులు మార్క్‌ఫెడ్‌కు కందులను విక్రయించడానికి ఆసక్తి చూపడం లేదన్నారు. ఉరవకొండలో కందుల కొనగోలు కేంద్రం ప్రారంభమై 4 రోజులు గడిచినా ఒక్క గింజ కూడా ఇప్పటి వరకు కొనగోలు జరుగకపోవడం రైతుల ఇబ్బందులకు అద్దం పడుతోందన్నారు. ఇన్ని నిబంధనల నడుమ ఇక్కడ కందులను విక్రయించలేమని రైతులు ఎక్కువగా కర్నాటకలోని రాయచూర్ తదితర ప్రాంతాలకు పంటను తరలించుకొని వెళ్లి వ్యయ ప్రయాసలు పడుతున్నారన్నారు. జిల్లా కలెక్టర్, వ్యవసాయశాఖ జిల్లా అధికారులు వాస్తవ పరిస్థితులను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి నిబంధనలు సడలించేలా చూడాల్సిన అవసరం ఉందన్నారు.

## వైభవంగా శ్రీ దొడగట్టమ్మ, కరియమ్మ దేవతల ద్వితీయ వార్షికోత్సవవేడుకలు


ఉత్సవమూర్తులకు గంగ పూజ దృశ్యం

అమరాపురం జనవరి 27ప్రభాతవార్త

మండలపరిధిలో హలుకూరు గ్రామం వద్ద వెలిసిన శ్రీ దొడగట్టమ్మ, కరియమ్మ దేవతల ద్వితీయ వార్షికోత్సవ వేడుకలు సోమవారం దేవాలయ ప్రాంగణంలో వైభవంగా జరిగాయి. 2రోజుల పాటు దేవత ఉత్సవాలను ఆలయఅధ్యక్షులుపూజారి పేలుబండ రామన్న ల సమక్షంలో నిర్వహించారు. ఈ కార్యక్రమం నందు పీ.ఎం. చంద్రశేఖర్, హలుకూరు పంచాయతీ టిడిపి కన్వీనర్ చన్నబసప్ప, మాజీ డీలర్ శ్రీనివాస్ ,డీలర్ హిమంతరాజ్, మాజీ డీలర్ దివాకర్, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు. దొడగట్టమ్మ, కరియమ్మ దేవతల ఉత్సవమూర్తులను చిట్టనడుకు గ్రామం నుండి హలుకూరు దీన్నే గుడి వద్దకు ఊరేగింపుగా వచ్చి సోమవారం దొడగట్టమ్మ, కరియమ్మ దేవతలకు దేవాలయప్రాంగణంలో ఉన్న కొలనులో గంగా పూజ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. దేవత ఉత్సవ ఉత్సవమూర్తులతో పాటు మహిళలు పూర్ణకుంభాలతో దేవాలయాలకు మేళ తాళాల మధ్య ఊరేగింపుగా విచ్చేశారు. అనంతరం వేద పండితుల ఆధ్వర్యంలో దుర్గాహోమం,నవగ్రహ హోమం ,వాస్తు హోమం తదితర కార్యక్రమాలను దేవాలయం వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయం నందు ఉత్సవమూర్తులకు పూలతో అలంకరణ చేసి విశేషపూజలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విశేష పూజలను నిర్వహించారు. దేవాలయ భక్తులచే పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## బాధితకుటుంబానికి శ్రీపద్మశాలీయ బహుత్తమ సంఘం నాయకుల చేయూత

ధర్మవరం, జనవరి 27,ప్రభాతవార్త

పట్టణంలోని వైఎస్ఆర్ కాలనీకి చెందిన నల్లగుండ్ల శ్రీరాములు అనారోగ్యంతో వారం రోజుల క్రితం మృతిచెందాడు. ఈ విషయం తెలుసుకున్న శ్రీపద్మశాలీయ బహుత్తమ సంఘం ఆధ్వర్యంలో సోమవారం శ్రీరాములు ఇంటికి వెళ్లి భార్య నల్లగుండ్ల సుజాతను పరామర్శించి రూ.5వేలు ఆర్థికస్సాయ అందజేశారు. ఆర్థికసాయం అందించిన వారిలో ఆ సంఘం అధ్యక్ష, ఉపాధ్యక్షులు పుత్తారుద్రయ్య, జింకానాగభూషణం, నాయకులు బాలకుల్లాయప్ప, వడకలభాస్కర్, రెడ్డప్ప, గంగాధర్, బుదారపు శీన, ఊట్లనరేంద్ర,లక్ష్మీనారాయణ, సుబ్రమణ్యం, కాకి ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

## అనంత మెగా మెడికల్ క్యాంపును విజయవంతం చేయండి

### నేడు గోనుగుంట్ల అనంతరెడ్డి వర్ధంతి వేడుకలు

బత్తలపల్లి,జనవరి 27 ప్రభాతవార్త

టీడీపి రాష్ట్ర కార్యదర్శి,ఏపీ అర్బన్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ గోనుగుంట్ల విజయ్ కుమార్ తండ్రి,ధర్మవరం మాజీ ఎమ్మెల్యే దివంగత గోనుగుంట్ల అనంతరెడ్డి వర్ధంతి సందర్భంగా ఏర్పాటు చేయనున్న అనంత మెగా మెడికల్ క్యాంపును విజయవంతం చేయాలని మండల టిడిపి కన్వీనర్ గోనుగుంట్ల నారాయణరెడ్డి పేర్కొన్నారు. సోమవారం బత్తలపల్లిలోని టిడిపి కార్యాలయంలో మండల టిడిపి కన్వీనర్ గోనుగుంట్ల నారాయణరెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ నెట్టెం రమణ, షేక్ మోలా,వడ్డే బొజ్జప్ప తదితరులు మాట్లాడుతూ మండలంలోని మాల్యవంతం గ్రామంలోని అనంతఘాట్లో అనంతరెడ్డి వర్ధంతి వేడుకలు కుటుంబం సభ్యులు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారన్నారు. మంగళవారం వర్ధంతి సందర్భంగా మాల్యవంతం గ్రామంలో గోనుగుంట్ల విజయ్ కుమార్ ఆధ్వర్యంలో అనంత మెగా మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేశారన్నారు. జిల్లాలోని ప్రముఖ వైద్యులు హాజరవుతున్నట్లు తెలిపారు. మెగా మెడికల్ క్యాంపుకు హాజరయ్యే డాక్టర్లు జనరల్ లాప్రోస్కోపిక్ సర్జన్ డాక్టర్ కే కొండయ్య, కార్డియాలజిస్ట్ డా.జి.ప్రదీప్ క్రిష్ణ,సైకియాట్రిస్ట్ డాక్టర్ ఉన్నం శశాంక్,చర్మ వ్యాధుల నిపుణులు చల్లా నీలిమ,కంటి వైద్య నిపుణులు శివప్రకాష్ రావు,దంత వైద్య నిపుణులు వెంకటరామారెడ్డి, ఎముకల వైద్య నిపుణులు ఎం. దివాకర్,గర్భిణీ స్త్రీల నిపుణురాలు చిట్టా.శ్రీలక్ష్మి, సత్యం సిటీ స్కాన్ ఎండి జొన్న సత్యనారాయణ,చిన్న పిల్లల వైద్య నిపుణులు భాస్కర్ నాయక్,షుగర్ వ్యాధి నిపుణులు ఉదయ్ కుమార్ తదితరులు హాజరవుతున్నట్లు తెలిపారు.ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు పేర్కొన్నారు.

## ఒక్కసారిగా అలుముకున్న మంటలు అదుపులోకి తెచ్చిన అగ్నిమాపక సిబ్బంది

గుడిబండ జనవరి 27 ప్రభాతవార్త:

మండల పరిధిలోని తిమ్మలాపురం గ్రామ శివారులో ఒక్కసారిగా అగ్ని మంటలు వ్యాపించడంతో గ్రామస్తులు భయాందోళనలకు గురయ్యారు. ఈ సందర్భంగా గ్రామస్తులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. సకాలంలో స్పందించిన అగ్నిమాపక సిబ్బంది వ్యాపిస్తున్న మంటలను అదుపు చేయడంతో గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు.


మంటలను ఆర్పుతున్న అగ్నిమాపక సిబ్బంది

## బంజారాల సమస్యలు జాతీయ ఎస్టీ కమిషన్ గారి దృష్టికి

### ఏబిబిఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఆంజనేయులు నాయక్

సోమందేపల్లి జనవరి 27 ప్రభాతవార్త


జాతీయ ఎస్టి కమిషన్ చైర్మన్ కు వివరిస్తున్న దృశ్యం

ఢీల్లీ కేంద్రంగా జాతీయ ఎస్టి కమిషన్ ఛైర్మన్ తో ఏ బి బి ఎస్ ఎస్ అఖిల భారత బంజారా సేవా సంఘం నాయకులు మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు ఆంజినేయులు నాయక్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుంగావత్ రమేష్ నాయక్, కర్నూల్ జిల్లా నాయకులు సీతారాం నాయక్ సోమవారం ఢిల్లీలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా బంజారా లు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. నేషనల్ కమిషన్ ఫర్ షెడ్యూల్ ట్రైబ్స్ చైర్ పర్సన్ అయినటువంటి శ్రీఅంతర్ సింగ్ ఆర్యతో సమావేశం సజావుగా కొనసాగింది. బంజారాలు ఎదుర్కొంటున్నా పలు సమస్యలను కులా కుశంగా వివరించారు బంజారాల ఆరాధ్య దైవం అయిన శ్రీ సంత్ శ్రీ సేవా లాల్ మహారాజ్ గారి జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా జరిపించా లని,అదేవిధంగా ఆ రోజు సెలవు దినంగా ప్రకటించుట కొరకు కమిషన్ కృషి చేయాలన్నారు. రాష్ట్రంలో అన్ని జిల్లాల కేంద్రంగా బంజారా భవన్లు నిర్మించా లని, యస్.టి ఉద్యోగుల ప్రమోషన్స్ విషయంలో జాప్యం వహించకుండా రోస్టర్ వైజ్ అర్హులైన వారిని ప్రమోషన్స్ కల్పించాలన్నారు. గిరిజన తాండాలలో మౌలిక వసతులు రోడ్లు, త్రాగునీరు, విద్య,వైద్యం తదితర సదుపాయాలు కలుగజేయాలన్నారు. సమస్యలను గౌరవఛైర్మన్ క్లుప్తంగా విని సానుకూలంగా స్పందించడం జరిగిందన్నారు. త్వరలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గిరిజన తాండాలలో పర్యటిస్తానని వారికి హామీ ఇచ్చారు.

## పసికందును పంట కాలవలో పడేసిన వెళ్లిన కసాయి తల్లి



బుక్కపట్నం జనవరి 27 ప్రభాతవార్త

బుక్కపట్నం మండల కేంద్రంలోని ప్రధాన రహదారి పక్కన ప్రవహిస్తున్న పంట కాలువలో అప్పుడే పుట్టిన పసికందును పంట కాలవలో పడేసిన వెళ్లిన కసాయి తల్లి. బుక్కపట్నంలో చెరువు నీరు నడిబొంటున పంట పొలాలకు వెళ్తున్న కాలువలో పసికందు దర్శనం. నీటిలో ఉన్న పసికందును చూసేందుకు భారీగా తరలివచ్చిన గ్రామస్తులు,ఐసిడిఎస్ అధికారులకు, పోలీసులకు సమాచారం ఇచ్చిన స్థానికులు. ఘటన స్థలానికి చేరుకున్న ఎస్సై కృష్ణమూర్తి పలువురుని విచారించి సమాచారం స్వీకరించడం జరిగింది. బుక్కపట్నం ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బందిని, ఆశ వర్కర్లను ఈ విషయంపై సమగ్రంగా చర్చించడం జరిగింది. పసికందు మృతదేహాన్ని పెనుగొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగిందని, మంగళవారం రోజున పోస్టుమార్టం నిర్వహిస్తారని, ఈ సంఘటనపై కేసు నమోదు చేసినట్టు ఎస్సై కృష్ణమూర్తి ప్రకటనలో తెలియజేశారు.

## ఆర్టీసీలో దుకాణాల టెండర్లకు ఆహ్వానం..

ధర్మవరం రూరల్ జనవరి 27 ప్రభాతవార్త



టెండర్ వివరాలు తెలుపుతున్న డిపో మేనేజర్

ధర్మవరం ఆర్టీసీ బస్టాండ్ ఆవరణంలో అనువైన దుకాణముల టెండర్లను నిర్వహించడం జరుగుతుందని డిపో మేనేజర్ సత్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెజ్, నాన్ వెజ్ హోటల్ కు, ఫ్లెక్సీ ప్రింటర్స్ కు, కూల్ డ్రింక్ మరియు బేకరీ, మొబైల్ రిపేర్, కంప్యూటర్ రిపేర్, పైప్స్ గోడౌన్, ఎగ్గిబిజినెస్ సేల్స్, జిమ్ రెస్ట్ రూమ్ మరియు స్టోర్ రూమ్ గదులు అద్దెకు కలవని తెలిపారు. ఉత్సాహవంతులైన వారు ఈనెల 21వ తేదీ నుండి ఫిబ్రవరి 5వ తేదీ వరకు ఉదయం 10:30 గంటల నుండి సాయంత్రం ఐదుగంటలవరకు డిపోమేనేజర్ కార్యాలయంలో టెండర్ ఫారం విక్రయించడం జరుగుతుందని తెలిపారు. టెండర్ ఫారం ధర 885 రూపాయలు ఉంటుందని పూరించిన టెండర్ ఫారం లను ఫిబ్రవరి 6వ తేదీ జిల్లా ప్రజా రవాణా అధికారి కార్యాలయం పుట్టపర్తి నందు ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం రెండు గంటల లోపు టెండర్ బాక్స్ నందు వేయవలెనని తెలిపారు. ఇదేరోజు మధ్యాహ్నం 3 గంటలకు టెండర్ బాక్స్ తెరవబడునని ఆసక్తి గల వ్యాపార వర్గాల వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డిపో మేనేజర్ సత్యనారాయణ తెలిపారు.

## అసంక్రమిత వ్యాదులపై సర్వే తనిఖీ, అవగాహన

శ్రీ సత్యసాయి జిల్లా వైద్యము జనవరి 27 ప్రభాతవార్త:


అసంక్రమిత వ్యాధులపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

అసంక్రమిత వ్యాదుల సర్వే కార్యక్రమము లో బాగంగా ప్రాథమి క ఆరోగ్య కేంద్ర ము పుట్టపర్తి పరిది లోని జగ రాజుపల్లిలో సోమవారము శ్రీ సత్య సాయి జిల్లా ఎన్ సి డి, ఆర్ బి ఎస్ కె ప్రోగ్రాం అధికారిని డాక్టర్ నివేదిత ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు.సిబ్బంది గృహములనందు అసంక్రమిత వ్యాదులు పై చేయు పరీక్షలను పరిశీలించి, వ్యాదులుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆరోగ్యము పట్ల జాగ్రత్తలు పాటించాలని, అశ్రద్ధ చేయరాదని, మంచి అలవాట్లు, ఆరోగ్య కరమైన ఆహారం, వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత పాటించి, పౌష్టికరమైన ఆహారాన్ని తీసుకుంటూ ఆరోగ్య కరమైన జీవనము సాగించాలని సూచించారు. ఈ కార్యక్రమములో సామాజిక ఆరోగ్య అధికారి నగేష్, పీహెచ్ఎన్ లలితకుమారి సూపర్ వైజర్ వెంకట రమణ , ఎం ఎల్ హెచ్ పి అపర్ణా, ఆరోగ్య కార్యకర్త ప్రమీల, ఆశా కార్యకర్త జ్యోతి పాల్గొన్నారు.

## ఎస్టియు డైరీని ఆవిష్కరించిన ఎంఈఓ రవిచంద్ర


ఎస్టియు డైరీ ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

గుడిబండ జనవరి 27 ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని ఎంఈఓ కార్యాలయంలో మండల విద్యాధికారి రవిచంద్ర కుమార్ ఎస్టియు 2025 డైరీ, క్యాలెండర్ లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యలను పిఆర్సీ,డిఎఅండ్ఐఆర్, పదవి విరమణ కాబోతున్న ఉపాధ్యాయులకు ప్రయోజనాలు అందేలా చూడాలని రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం సభ్యులకు సూచించారు. తదనంతరం ఎస్టియు సత్యసాయి జిల్లా కార్యదర్శి జయకృష్ణ మాట్లాడుతూ తక్షణమే 12వ వేతన సవరణ సంఘం నియమించి 30శాతం ఐఆర్ ప్రకటించాలని అలాగే ఉద్యోగులకు రావాల్సిన డిఎలను ఈఎల్ఎస్ ను వెంటనే విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కరియప్ప, జిల్లా కార్యదర్శి జయకృష్ణ మండల ప్రధానకార్యదర్శి నరహరి,బంగారులింగప్ప, కార్తీక్ సిబ్బంది ఆనంద్,భీమరాజు తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల తనికి చేపట్టిన డాక్టర్ల బృందం

తాడిమర్రి జనవరి 27 (ప్రభాతవార్త)


పెన్షన్లు పరిశీలిస్తున్న అధికారులు

మండలంలో అనారోగ్య రీత్యా మంజూరైన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పై మూడు రోజులపాటు వైద్య అధికారుల ఆధ్వర్యంలో పునః పరిశీలన చేపట్టనున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా సోమవారం ఏకపాదం పల్లి, పిన్నదరి కునుకుంట్ల రామాపురం తాడిమర్రి నిడిగల్లు నారసింపల్లి గ్రామాలలో అనంతపురం మెడికల్ కాలేజీ నుంచి వచ్చిన వైద్య బృందం సభ్యులు డాక్టర్ నరసింహారెడ్డి, డాక్టర్ చైతన్య పర్యటించి 15 వేల రూపాయలు పింఛన్ తీసుకుంటున్న లబ్ధిదారుల పరిస్థితి వారి ఆరోగ్యానికి సంబంధించిన సర్టిఫికెట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా డాక్టర్ల బృందం సభ్యులు మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం 15 వేల రూపాయల ఎన్టీఆర్ భరోసా పింఛన్ పొందుతున్న లబ్ధిదారుల ఆరోగ్య పరిస్థితి మరియు సర్టిఫికెట్లు పరిశీలన చేపట్టడం జరిగిందని అన్నారు. సర్టిఫికెట్ల పరిశీలన అనంతరం ప్రభుత్వానికి నివేదిక అందజేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకట రంగారావు తాడిమర్రి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ హరిత తో పాటు హెల్త్ సూపర్వైజర్ జె రాంకుమార్ హెల్త్ అసిస్టెంట్ జానకిరామ్ ఆయా గ్రామాలకు సంబంధించిన ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## ప్రజల ఆరోగ్యాలను పట్టించుకోరా..!!

### -చెత్తను తొలగించడంలో అధికారుల తీవ్ర నిర్లక్ష్యం
### -మున్సిపల్ అధికారుల తీరును నిరసిస్తూ సిపిఎం ధర్నా

గుంతకల్లు, జనవరి 27 ప్రభాతవార్త



మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తున్న సిపిఎం పార్టీ నాయకులు

పట్టణంలో చెత్త పేరుకపోయి ప్రజలు అనారోగ్యాల బారిన పడుతున్నా పట్టించుకోరా అని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బి.శ్రీనివాసులు ధ్వజమెత్తారు. అధికారుల తీరును నిరసిస్తూ సోమవారం ఆ పార్టీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో ఏ మూలకు చూసినా చెత్త కనిపిస్తోందన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం క్లాప్ ఆటోలను రద్దు చేయడంతో పరిస్థితి మరింత దారుణంగా తయారైందన్నారు. వారానికి ఒకసారి కూడా చెత్తను తీసే పరిస్థితి లేకపోవడంతో ప్రజలు అనారోగ్యాల బారిన పడుతున్నారని పేర్కొన్నారు. మున్సిపల్ అధికారులు చెత్తను తొలగించడంలో తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. పట్టణ విస్తీర్ణం పెరుగుతున్నా పారిశుధ్య కార్మికులను పెంచడంలో అధికారులు అలసత్వం ప్రదర్శిస్తున్నారని విమర్శించారు. ఇప్పటికైనా అధికారులు పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించి ప్రజారోగ్యాన్ని కాపాడాలని కోరారు. అనంతరం మున్సిపల్ కమీషనర్ నయీమ్‌అహమ్మద్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి మారుతిప్రసాద్, కసాపురం రమేష్, నాయకులు సురేంద్ర, రంగమ్మ, పట్టణ కమిటీ సభ్యులు అబ్దుల్లా, షాషా, సూరి, తదితరులు పాల్గొన్నారు.

## గేట్స్‌లో హానర్ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం


అవార్డులను అందచేస్తున్న దృశ్యం

గుత్తి, జనవరి 27 ప్రభాతవార్త

గేట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ప్రతి ఏటా అకాడమిక్స్ ఎగ్జామ్‌లలో 75 నుండి 100 శాతం మార్కులు సాధించిన విద్యార్థులకు వారి తల్లిదండ్రుల సమక్షంలో ప్రతిభా పురస్కారాలను అందచేస్తున్నారు. ఇందులో భాగంగా ఈ ఏడాది బిటెక్, ఎంసిఎ, ఎంబిఎ చదువుతున్న విద్యార్థులకు ఈ అవార్డలను అందచేశారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ వికె పద్మావతి మాట్లాడుతూ విద్యార్థులను ప్రోత్సహించడం కొరకు ఈ హానర్ అవార్డుల కార్యక్రమాన్ని మొదలు పెట్టామన్నారు. అలాగే అకాడమిక్స్‌తో పాటు టెక్నికల్ స్కిల్స్‌ను పెంపొందించుకోవాలని కోరారు. విద్యార్థుల కృషి పట్టుదలతో పాటు కళాశాల యాజమాన్యం అందచేస్తున్న సౌకర్యాలను వినియోగించుకుని వారు ఎంచుకున్న రంగంలో ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ వికె పద్మావతి, ఎండి రఘునాథరెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ సుధాకర్, ఏఒ ఇంతియాజ్‌బాష, ప్రోగ్రాం కో ఆర్డినేటర్లు నవీన్‌కుమార్, బ్లెస్సి, అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఏబివిపి రాష్ట్ర సభ్యునిగా శివరాజ్


శివరాజ్ (ఫైల్‌ఫోటో)

గుత్తి, జనవరి 27 ప్రభాతవార్త

అఖిలభారత విద్యార్థి పరిషత్ రాష్ట్ర కార్యవర్గసభ్యునిగా శివరాజ్ ఎంపికయ్యారు. రాష్ట్ర మహాసభలో ఆయనను ఎంపిక చేస్తూ రాష్ట్రశాఖ నిర్ణయించింది. విద్యార్థుల సమస్యల పరిష్కారంకోసం తాను కృషి చేస్తానని ఈసందర్భంగా ఆయన పేర్కొన్నారు.

## గోరంట్ల ప్రైవేటు పాఠశాలల సంఘం ఆధ్వర్యంలో క్యాలెండర్ ఆవిష్కరణ


క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

గోరంట్ల, జనవరి 27 ప్రభాతవార్త

గోరంట్ల ప్రైవేటు పాఠశాలల సంఘం ఆధ్వర్యంలో ప్రైవేటు పాఠశాలల సంఘం క్యాలెండర్‌ను సోమవారం గోరంట్ల మండల విద్యాధికారులు జాన్‌రెడ్డప్ప, గోపాల్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో శ్రీసత్యసాయి జిల్లా జనరల్ సెక్రటరీ గౌస్‌బాషా, గోరంట్ల ప్రైవేటు పాఠశాలల కరస్పాండెంట్లు రామమోహన్‌రెడ్డి, లక్ష్మీపతి, శ్రీధర్‌రెడ్డి, అంజనరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్యాన్ని నిర్దేశించుకొని చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించండి

- స్టడీ మెటీరియల్ పంపిణీలో రాఘవేంద్ర చారిటబుల్ ట్రస్టు చైర్మెన్ నర్రా కేశన్న - ఇకపై ప్రతి ఏడాది ట్రస్టు తరపున 10వ తరగతి టాపర్లకు నగదు ప్రోత్సాహకాలు


విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేస్తున్న రాఘవేంద్ర చారిటబుల్ ట్రస్టు చైర్మెన్ నర్రా కేశన్న

ఉరవకొండ, జనవరి 27 ప్రభాతవార్త

లక్ష్యాన్ని నిర్ధేశించుకొని చదివి తల్లిదండ్రుల కలలను సాకారం చేస్తూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని రాఘవేంద్ర చారిటబుల్ ట్రస్టు చైర్మెన్ నర్రా కేశన్న


స్టడీ మెటీరియల్ అందుకున్న విద్యార్థులతో దాత, హెచ్‌ఎం తదితరులు

పిలుపునిచ్చారు. మండల పరిధిలోని మోపిడి, ఆమిద్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో 10వ తరగతి చదువుతున్న దాదాపు 100 మంది విద్యార్థులకు ట్రస్టు తరుపున తన తనయుడు దివంగత వైద్యులు డాక్టర్ నర్రా చైతన్య జ్ఞాపకార్థం స్టడీ మెటీరియల్‌ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నర్రా కేశన్న మాట్లాడుతూ తన తనయుడు నర్రా చైతన్య జ్ఞాపకార్థం ఇకపై ప్రతి ఏడాది మోపిడి, ఆమిద్యాల పాఠశాలల్లో 10వ తరగతి పరీక్షల్లో టాపర్లుగా నిలిచిన ఇద్దరు విద్యార్థులు చొప్పున మొదటి బహుమతిగా 10,116 రూపాయలు, రెండవ బహుమతిగా 5,116 రూపాయల నగదు ప్రోత్సాహకాలను అందించడం జరుగుతుందని ప్రకటించారు. ఎవరూ దొంగలించలేనిది చదువొక్కటేనని చదువు సమాజంలో కీర్తి ప్రతిష్టలను తెచ్చి పెడుతుందని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆమిద్యాల, మోపిడి జెడ్పీ హైస్కూళ్ల ప్రధానోపాధ్యాయులు దేవి మంజుల, వాలేనాయక్, ఉపాధ్యాయులు సంజీవ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వజ్రకరూరు జెడ్పీ హైస్కూల్ స్కౌట్, గైడ్స్ విద్యార్థుల ప్రతిభ

- గణతంత్ర దినోత్సవ వేడకల్లో కలెక్టర్ ప్రశంసలందుకున్న విద్యార్థులు
- అభినందించిన వజ్రకరూరు సర్పంచ్ మోనాలిసా, హెచ్‌ఎం స్వర్ణలత


కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందుకొంటున్న వజ్రకరూరు జెడ్పీ హైస్కూల్ విద్యార్థులు

ఉరవకొండ, జనవరి 27 ప్రభాతవార్త

జిల్లా కేంద్రం అనంతపురంలోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో ఆదివారం జరిగిన 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో వజ్రకరూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన



స్కౌట్ అండ్ గైడ్స్ విద్యార్థుల ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. స్కౌట్ అండ్ గైడ్స్ కెప్టెన్‌గా వ్యవహరించిన ఉపాధ్యాయురాలు ప్రభావతి ఆధ్వర్యంలో ప్రదర్శన ఆహుతులను కట్టిపడేసింది. విద్యార్థులు, కెప్టెన్‌ను జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్ ప్రశంసా పత్రాలు అందించి అభినందించారు. ఈ క్రమంలోనే సోమవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులను గ్రామ సర్పంచ్ మోనాలిసా, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు స్వర్ణలత, ఉపాధ్యాయుల బృందం ప్రత్యేకంగా అభినందించారు. రాబోవు రోజుల్లో ఇలాంటి కార్యక్రమాల్లో మరింత ఉత్సాహంగా పాల్గొని పాఠశాలకు మరిన్ని అవార్డులు సాధించాలని సూచించారు.

## పూర్ణానందస్వామి ఆలయంలో విశేష పూజలు

- వైభవంగా విగ్రహ ప్రతిష్ట 5వ వార్షికోత్సవ వేడుకలు


పూర్ణానందస్వామివారికి ప్రత్యేక పూజలు చేసిన దృశ్యం

ఉరవకొండ, జనవరి 27 ప్రభాతవార్త

పట్టణంలోని రేణిమాకులపల్లి రోడ్డులోగల భువనేశ్వరి అమ్మవారి ఆలయంలో స్వస్తిశ్రీ క్రోధినామ సంవత్సరం పుష్యమాస శుద్ధ త్రయోదశి సోమవారం పూర్ణానందస్వామి వారికి విశేష పూజలు జరిగాయి. స్వామివారి విగ్రహ ప్రతిష్ట 5వ వార్షికోత్సవం సందర్భంగా ఉదయం విశేష అభిషేకం, కుంకుమార్చన, దేవి ఖడ్గమాల పారాయణం, శ్రీసూక్త పారాయణ పూజలు భక్తిశ్రద్ధలతో కొనసాగాయి. పట్టణ, గ్రామీణ ప్రాంతాలకు చెందిన భక్తులు పెద్దఎత్తున హాజరై స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాన్నం ఆలయంలో అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో భువనేశ్వరిదేవి ఆలయ కమిటీ చైర్మెన్ గవ్వల సోమశేఖర్, వైస్ ప్రసిడెంట్ దాస నాగభూషణ, కమిటీ సభ్యులు రమేష్, బసవరాజు, రాఘవేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.


కుంకుమార్చన కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు

## విద్యార్థినులు స్వీయ రక్షణ నైపుణ్యం పెంపొందించుకోవాలి

- ఐసీడీఎస్ ప్రాజెక్టు ఉరవకొండ సీడీపీఓ డాక్టర్ బి.ఎన్.శ్రీదేవి
- ఆదర్శ, గిరిజన రెసిడెన్షియల్, బాలికోన్నత పాఠశాలల్లో అవగాహన


చిన్నముష్టూరు గ్రామంలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతున్న సీపీడీఓ డాక్టర్ బి.ఎన్.శ్రీదేవి

ఉరవకొండ, జనవరి 27 ప్రభాతవార్త

విద్యార్థినులు ప్రతి ఒక్కరూ స్వీయ రక్షణ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని ఐసీడీఎస్ ఉరవకొండ ప్రాజెక్టు సీడీపీఓ డాక్టర్ బి.ఎన్.శ్రీదేవి పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్, అసిస్టెంట్ కలెక్టర్ వినూత్న ఆదేశాల మేరకు సోమవారం మండల పరిధిలోని చిన్నముష్టూరు గ్రామంలోగల ప్రభుత్వ ఆదర్శ పాఠశాల, ఉరవకొండలోని


గిరిజన బాలికల రెషిడెన్షియల్ పాఠశాలలో విద్యార్థినులకు స్వీయ రక్షణపై శిక్షణ ఇస్తున్న కరాటే మాస్టర్

గిరిజన బాలికల రెసిడెన్షియల్ పాఠశాల, జెడ్పీ బాలికోన్నత పాఠశాలల్లో స్ట్రైంత్నింగ్ స్లేవ్ కార్యక్రమాన్ని నిర్వహించి అనుభజ్ఞులైన కరాటే మాస్టర్లచే స్వీయ రక్షణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీడీపీఓ డాక్టర్ బి.ఎన్.శ్రీదేవి మాట్లాడుతూ కౌమార దశలో ఉన్న బాలికల కోసం రాష్ట్రంలోనే మొట్టమొదటి సారిగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ ప్రత్యేక చొరవతో అనంతపురం జిల్లాలో ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా సమాజంలో జరుగుతున్న దారుణాల గురించి బాలికలకు సంపూర్ణ అవగాహన కల్పించి అత్యవసర పరిస్థితుల్లో తమను తాము ఎలా రక్షించుకోవాలో తెలియజేయడం జరుగుతోందన్నారు. స్వీయ రక్షణ శిక్షణ పొంది భవిష్యత్తును ఆనందమయం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ ప్రశస్తకుమారి, గిరిజన బాలికల రెసిడెన్షియల్ పాఠశాల ప్రిన్సిపాల్ అరుణాదేవి, జెడ్పీ బాలికోన్నత పాఠశాల హెచ్‌ఎం అనీతకుమారి, కరాటే కోచ్‌లు మురళీకృష్ణ, హరికృష్ణ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు హసీనా బేగం, పద్మా, రబియా, రాజేశ్వరి, తిరుపాల్ బాయి, ఆర్డీటీ కల్చరల్ టీం సభ్యులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్రగాయాలు

బత్తలపల్లి, జనవరి 27 ప్రభాతవార్త

మండల కేంద్రమైన బత్తలపల్లిలో బొలెరో వాహనం ఢీ కొన్న ప్రమాదంలో ద్విచక్రవాహనదారుడు తీవ్రంగా గాయపడిన సంఘటన సోమవారం చోటు చేసుకుంది. బత్తలపల్లి పోలీసులు తెలిపిన సమాచారం మేరకు... వైఎస్సార్ కడప జిల్లా సింహాద్రిపురం మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన ఓబులేసు కుమారుడు అరిగల రాంబాబు సోమవారం ధర్మవరంకు వ్యక్తిగత పనులపై ద్విచక్రవాహనంలో వెళ్లాడు. సాయంత్రం తిరిగి స్వగ్రామానికి ద్విచక్రవాహనంలో వెలుతున్నాడు. బత్తలపల్లి వైపు నుంచి ధర్మవరం వెలుతున్న బొలెరో వాహనం ఉన్నపలంగా ఆటో గ్యారేజీలోకి తిప్పడంతో ఎదురుగా వస్తున్న ద్విచక్రవాహనాన్ని ఢీ కొంది. ఈ ప్రమాదంలో రాంబాబు తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు వెంటనే ఆర్డీటి ఆసుపత్రికి తరలించారు. ఇక్కడ ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం అనంతపురం తరలించారు. సమాచారం అందుకున్న బత్తలపల్లి పోలీసులు ఆసుపత్రికి చేరుకుని క్షతగాత్రునితో వివరాలు అడిగి తెలుసుకున్నారు.

## పొట్లమర్రిలో త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం

బత్తలపల్లి, జనవరి 27 ప్రభాతవార్త

ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు రచించిన అధ్యాత్మిక త్రైత సిద్ధాంత గ్రంధాలను త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి. ఇందూ జ్ఞాన వేదిక ధర్మవరం కమిటి అధ్యక్షులు లక్ష్మీనారాయణ ఆచారి ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. సోమవారం మండలంలోని పోట్లమర్రి, మాల్యవంతం గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిగూఢ తత్వార్థ బోధిని అనే గ్రంథంలో 110 వేమన పద్యాలుకు అధ్యాత్మిక వివరం వ్రాశారన్నారు. వేమన దైవాంశ సంభూతుడు అని వేమన భగవాన్ అని గ్రంథంలో వ్రాశారన్నారు. కనుక నేటి తరంనకు వేమన పద్యాల జ్ఞాన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు.. ఈ కార్యక్రమంలో సభ్యులు భాస్కర్ సాదు, శివమ్మ, ఈశ్వరమ్మ, కృష్ణవేణి, సునీత, శారద, గంగాదేవి, చౌడేశ్వరి, త్రైతేశ్వరి, చంద్రశేఖర్, మోహన్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ పంచాయతీ కార్యదర్శిగా రాజవర్ధన్


పంచాయతీ కార్యదర్శి రాజవర్ధన్

గుడిబండ జనవరి 27 ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని సచివాలయంలో విధులు నిర్వహిస్తున్న గ్రేడ్ 6 పంచాయతీ కార్యదర్శి రాజవర్ధన్ ఉత్తమ పంచాయతీ కార్యదర్శిగా అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా సచివాలయ సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ఉపాధి హామీ పథకంలో విధులు నిర్వహిస్తున్న హనుమంతరాయప్ప, అగ్రికల్చర్ అసిస్టెంట్ నరసింహమూర్తి లు ఉత్తమ అవార్డులు అందుకున్నారు.

## ఆరోగ్య ఉప కేంద్రం తనిఖీ చేసిన సర్పంచ్

-సీజినల్ వ్యాధులపై అవగాహన కల్పించాలన్న మల్లెల జగదీష్


ఆరోగ్య ఉపకేంద్రంలో రికార్డులు పరిశీలిస్తున్న సర్పంచ్ మల్లెల జగదీష్

ఉరవకొండ, జనవరి 27 ప్రభాతవార్త

నియోజకవర్గంలోని వజ్రకరూరు మండలం చాబాల గ్రామంలోని ఆరోగ్య ఉప కేంద్రాన్ని సోమవారం గ్రామ సర్పంచ్ మల్లెల జగదీష్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిబ్బంది హాజరు పట్టిక, ఇతర రికార్డులను పరిశీలించారు. గ్రామంలోని ముఖ్యంగా గర్భవతులు, చిన్నపిల్లలు, బాలింతల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని సూచించారు. వాతావరణంలో మార్పుల జరుగుతున్న క్రమంలో సీజినల్ వ్యాధులు ప్రజల కుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పీ పావని, ఆశ కార్యకర్తలు లింగమ్మ, ధనలక్ష్మి తదితరులు ఉన్నారు.

## అవార్డులు పొందిన అధికారులకు సన్మానం


అవార్డు నేతలను సన్మానిస్తున్న దృశ్యం

బత్తలపల్లి, జనవరి 27 ప్రభాతవార్త

గణతంత్ర్య దినోత్సవం రోజున కలెక్టర్ చేతుల మీదుగా అవార్డులు అందుకున్న అధికారులను ఘనంగా సన్మానించారు. సోమవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ నరసింహనాయుడు అధ్యక్షతన సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయగా, ముఖ్యఅతిథులుగా ఎంపీపీ బగ్గిరి త్రివేణి, జెడ్పీటీసీ కోటి సుధలు హాజరయ్యారు. అవార్డులు అందుకున్న ఎంపీడీఓ కార్యాలయ ఏఓ శ్రీనివాసులు, బత్తలపల్లి పంచాయతీ కార్యదర్శి నారాయణస్వామి, బత్తలపల్లి సచివాలయ డిజిటల్ అసిస్టెంట్ అనిల్ కుమార్, డి.చెర్లోపల్లి సచివాలయ డిజిటల్ అసిస్టెంట్ రాజారెడ్డి, ఉపాధిహామీ పథకంలో టెక్నికల్ అసిస్టెంట్ వీరాంజనేయులు, మాల్యవంతం సచివాలయ సిరికల్చర్ అసిస్టెంట్ లావణ్యలత, ఎంపీడీఓ కార్యాలయ సబార్డినేట్ సుశీలమ్మలకు ఉత్తమ సేవా అవార్డులు అందుకున్నారు. వీరిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆయా కార్యాలయాల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కందుల కొనుగోలు కేంద్రం ప్రారంభం


కందులు కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న అధికారులు టిడిపి నాయకులు

బత్తలపల్లి, జనవరి 27 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ఇందిరమ్మ కాలనీలో మండల వ్యవసాయ గోదాము నందు మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో కందుల కొనుగోలు కేంద్రాన్ని వ్యవసాయ అధికారి ఓబిరెడ్డితో కలిసి టిడిపి కన్వీనర్ గోనుగుంట్ల నారాయణరెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కందులు క్వింటాలు ధర రూ,7550తో కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. కంది పంట సాగు చేసిన రైతులు ఆయా గ్రామాలలోని రైతు సేవ కేంద్రాలలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. కంది కొనుగోలుకు ప్రభుత్వం సూచించిన నాణ్యత ప్రమాణాలను పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి ఓబిరెడ్డి, టీడీపీ మండల కన్వీనర్ గోనుగుంట్ల నారాయణరెడ్డి, జక్కంపూడి నాగభూషణ, మారినేని కిరణ్ కుమార్, మండల సదాశివ, బొమ్మినేని శ్రీరాములు, వడ్డే బొజ్జప్ప, మార్కెఫెడ్ సిబ్బంది, మండల రైతులు పాల్గొన్నారు.

## దోమ లార్వా నివారణకై అబేట్ పిచికారి


దోమ లార్వా నివారణకై అబేట్ మందును పిచికారి చేస్తున్న దృశ్యం.

డి.హీరేహాళ్, జనవరి 27 ప్రభాతవార్త:

దోమ లార్వా నివారణకై వైద్య సిబ్బంది అబేట్ మందులు పిచికారి చేయించి దోమల వల్ల వ్యాప్తి చెందే వ్యాధుల గురించి ప్రజలకు వివరించారు. సోమవారం డి.హీరేహాళ్ మండలంలోని మదనహళ్లి గ్రామంలో ఎంఎల్‌హెచ్‌పి భువనేశ్వరి ఆధ్వర్యంలో ప్రజలకు సీజనల్ వ్యాధులతో పాటు దోమల వల్ల వ్యాపించే మలేరియా, చికెన్ గునియా, డెంగ్యూ లాంటి వ్యాధులు సంభవించకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. ఈ నేపథ్యంలో దోమ లార్వా నివారణకై నిలువ ఉన్న నీటిలో, కాలువలలలో, అబేట్ మందును పిచికారి చేయించి నీటటి తొట్టలు, డ్రమ్ములు, ఇతర పాత్రల్లో నిలువ ఉన్న నీటిలో లార్వాలను గుర్తించి నీటిని పారబోయించారు. అనంతరం ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రైడే పాటించవలసిందిగా ప్రజలకు సూచించి ఇళ్లల్లో నీటి నిలువ ఉన్న పాత్రల మీద మూతలను ఉంచుకోవాల్సిందిగా తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి హరికృష్ణ, ఆశ వర్కర్ బాగ్యమ్మ పాల్గొన్నారు.

## పురుగుల మందు తాగిన వ్యక్తి మృతి

డి.హిరేహాళ్, జనవరి 27 ప్రభాతవార్త:


మృతుడు రవి ఫైల్ ఫోటో

డి.హిరేహాళ్ మండల కేంద్రానికి చెందిన రవి(42) ఈ నెల 22వ తేదీన మధ్యాహ్నం పురుగుల మందు తాగి ఆత్మహత్య యత్నంకు పాల్పడ్డాని వెంటనే స్థానికులు గమనించి హుటాహుటిన బళ్ళారి విమ్స్‌కు తరలించగా అక్కడ చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి మృతి చెందినట్లు ఎస్సై గురుప్రసాద్‌రెడ్డి తెలిపారు. ఆయన తెలిపిన మరిన్ని వివరాల మేరకు కర్ణాటక రాష్ట్రంలోని బళ్ళారి జిల్లా సింధవాళ గ్రామానికి చెందిన రవి డి.హిరేహాళ్ గ్రామంకు చెందిన వన్నూరమ్మను సుమారు 14 సంవత్సరాల క్రితం వివాహం చేసుకొన్నాడన్నారు. గత 10 సంవత్సరాల నుండి డి.హిరేహాళ్ గ్రామంలో నివాసం ఉంటున్నారని, ఇతను లారీ డ్రైవర్‌గా పనిచేస్తూ ఉండేవాడని, వీరికి ఓ కుమారుడు రాంచరణ్ (7), కుమార్తె చందన (12) కలిగిన సంతానం కలరని, ఇతను తరచుగా మద్యంకు అలవాటు పడి డ్రైవింగ్ పనికి పోయేవాడు కాదన్నారు. ఈ నెల 22వ తేదీన తన భార్యకు డ్యూటీకి వెళుతున్నానని చెప్పి మధ్యాహ్నం సమయంలో ఓబుళాపురం గ్రామ సమీపంలో పురుగుల మందు తాగుతున్న విషయం వారి కుటుంబ సభ్యులకు వీడియో కాల్ చేసి చెప్పాడన్నారు. వెంటనే మృతున్ని హుటిహుటిన బళ్ళారి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొని వెళ్లారన్నారు. అక్కడ చికిత్స పొందుతూ నిన్న రాత్రి మరణించాడన్నారు. మృతుని భార్య వన్నూరమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు ఎస్సై చెప్పారు.

## ఈవీఎంలను పరిశీలించిన కలెక్టర్ టీఎస్ చేతన్

ధర్మవరం, జనవరి 27,ప్రభాతవార్త

ధర్మవరం మార్కెట్ యార్డ్ లో ఎన్నికల అనం తరం భద్రపరచిన ఈవీఎంలు, వీవీప్యాట్ల ను సోమవారం కలెక్టర్ టీఎస్చేతన్ పరిశీలించారు. ధర్మవరం ఆర్డీఓ మహేశ్, తహసీల్దార్ నటరాజ్, వివిధ రాజకీయ పార్టీల నాయకులతో కలిసి ఈవీఎంలు, వీవీప్యాట్లను పరిశీలించారు. గోదాము వద్ద పోలీసులు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అనంతరం ఈవీఎంలు, వీవీ ప్యాట్లు ఎన్ని ఉన్నాయో పొందుపరచిన రికార్డులను పరిశీలించారు. ఇటువంటి ఇబ్బందికర పరిస్థితులు తలెత్తకుండా బందోబస్తు నిర్వహించాలని పోలీసులకు సూచించారు టీఎస్ చేతన్

## మంచి పుస్తకాలు... వ్యక్తిత్వ వికాస నేస్తాలు!

### - జిల్లా ఎస్పీ రత్న

- జిల్లా ఎస్పీకి పుస్తకాలు అందజేసిన ఏపీయూడబ్ల్యూజే నాయకులు


జిల్లా ఎస్పీకి పుస్తకాలు అందజేస్తున్న ఏపీయూడబ్ల్యూజే నాయకులు

పుట్టపర్తి, జనవరి 27( ప్రభాతవార్త):

మంచి పుస్తకాలు... మనిషి వ్యక్తిత్వాన్ని ఉన్నతంగా తీర్చిదిద్దే గొప్ప నేస్తాలని శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ వి. రత్న పేర్కొన్నారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు సి. పుల్లయ్య, ప్రధాన కార్యదర్శి డి.బాబు, ఉపాధ్యక్షుడు జయనందన్ రెడ్డి, కవి, సీనియర్ జర్నలిస్ట్ డాక్టర్ ఉద్దండం చంద్రశేఖర్ జిల్లా ఎస్పీని కలిసి సామాజిక, సాహిత్య పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలోని వివిధ రంగాల సమాచారాన్ని క్రోడీకరించి పుస్తకాలుగా నిలువరించడం అభినందనీయమన్నారు. శ్రీ సత్య సాయి జిల్లాకు కళ, సాంస్కృతిక, సాహిత్య, పర్యాటక పరంగా గొప్ప నేపథ్యం ఉందన్నారు. శ్రీకృష్ణదేవరాయల వేసవి విడిది పెనుకొండ గగన్ మహల్, బాబయ్య స్వామి దర్గా, ప్రజా కవి వేమన సమాధి, శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి, హేమావతి ఆలయాలు, లేపాక్షి నంది విగ్రహం, తిమ్మమ్మ మర్రిమాను, భగవాన్ శ్రీ సత్య సాయి ఆధ్యాత్మిక, సేవలు మొదలైన విశేషాలపై మరిన్ని మంచి పుస్తకాలు, వార్తా కథనాలు వెలువరించాలని జిల్లా రచయితలు, పాత్రికేయులకు ఎస్పీ రత్న ఈ సందర్భంగా సూచించారు.

## వాస్తవాలు విచారించి చట్ట పరిధిలో పరిష్కరించండి

పోలీసు అధికారులతో జిల్లా ఎస్పీ రత్న


ఫిర్యాదులు స్వీకరిస్తున్న జిల్లా ఎస్పీ రత్న

శ్రీ సత్య సాయి జిల్లా ప్రతినిధి, జనవరి 27( ప్రభాతవార్త)

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు వచ్చిన పిటీషన్లపై వాస్తవాలను విచారించి చట్టపరిధిలో న్యాయం చేయాలని జిల్లా ఎస్పీ రత్న పోలీస్ అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ( పిజిఆర్ ఎస్) కార్యక్రమాన్ని జిల్లా పోలీస్ కార్యాలయంలోని పోలీసు కాన్ఫరెన్స్ హాలులో జిల్లా ఎస్పీ నేతృత్వంలో నిర్వహించారు. ప్రజల నుంచి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 67 పిటీషన్లు వచ్చాయి. వృద్ధులు, వికలాంగులు, నడవలేని వారి వద్దకు ఎస్పీ స్వయంగా వెళ్లి అర్జీలను స్వీకరించి, పరిశీలించారు. భార్యాభర్తల గొడవలు, కుటుంబ సమస్యలు, రస్తా వివాదాలు, ఆన్లైన్ మోసాలు తదితర అంశాలపై ఫిర్యాదులు అందాయి. ఈ ఫిర్యాదులపై త్వరితగతిన స్పందించి, పరిష్కరించాలని జిల్లా ఎస్పీ సంబంధిత పోలీసు అధికారులను ఫోన్ ద్వారా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీతో పాటు అదనపు ఎస్పీ ఆర్ల శ్రీనివాసులు, లీగల్ అడ్వైజర్ సాయినాథ్ రెడ్డి, ఎస్బి సిఐ బాలసుబ్రమణ్యం రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## కాలు జారీ నీటి వంకలో పడి వ్యక్తి మృతి


నీటిలో పడిఉన్న శవం

గోరంట్ల, జనవరి 27 ప్రభాత వార్త

పశువులు మేపడానికి వెళ్లి ప్రమాదవశాత్తు కాలుజారి నీటి వంకలో పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన గోరంట్ల మండలంలో చోటుచేసుకుంది, ఏఎస్ ఐ శ్రీనివాసులు తెలిపిన వివరాల మేరకు... గోరంట్ల మండలంలోని వెంకటరమణ పల్లి గ్రామానికి చెందిన వడ్డీ గంగాధరప్ప 54 అను వ్యక్తి పశువులు మేపడానికి ఉదయం కొండ ప్రాంతంలోకి వెళ్లాడు, అయితే సాయంత్రమైనా ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు గాలించగా నీటి వంకలో మృతదేహం కనిపించింది, దీంతో వెంటనే పోలీసులకు సమాచారం అందించారు, ఎస్సై శ్రీనివాసులు సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం పెనుగొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కుమారుడు రామాంజనేయులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతునికి భార్య రంగమ్మ కుమారుడు ఉన్నారు.

## ఐసీడీఎస్ పీడీగా సుధా వరలక్ష్మికి పూర్తి బాధ్యతలు


ఐసిడిఎస్ పిడి సుధా వరలక్ష్మి

శ్రీ సత్యసాయి జిల్లా వైద్యము జనవరి 27 ప్రభాతవార్త:

శ్రీ సత్యసాయి జిల్లా ఐసీడీఎస్ ఇంచార్జ్ పీడీగా కొనసాగుతున్న ఓ.డి.చెరువు సీడీపీఓ సుధా వరలక్ష్మికి పూర్తి స్థాయి అదనపు బాధ్యతలు అప్పగించారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి సూర్యకుమారి ఉత్తర్వులు జారీ చేశారు. ఇటీవల ఐసీడీఎస్ లో జరిగిన పదోన్నతుల్లో ఆరుగురికి ఏపీడీలుగా అవకాశం కల్పించిన విషయం విదితమే. ఉమాదేవి అనే ఆమెను శ్రీ సత్యసాయి జిల్లా ఎంపవర్మెంట్ ఆఫీసర్(ఈఓ) (ఐసీడీఎస్ పీడీ)గా నియమిస్తారని విస్తృత ప్రచారం జరిగింది. అయితే అందరి అంచనాలను తలకిందులు చేస్తూ ఇంచార్జ్ పీడీగా కొనసాగుతున్న సుధా వరలక్ష్మి పూర్తి స్థాయి అదనపు బాధ్యతలు దక్కించుకోవడం విశేషం.

